నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 20, జూన్ 2024 పేజీలు: 04



# 'ప్రయివేట్'లో చదవలేక విద్యార్థుల అరిగోస

## అచ్చంపేట శ్రీ చైతన్యలో పాఠ్యపుస్తకాల మోత

- అధిక ధరలకు బుక్స్, యూనిఫాం అమ్మకాలు
- పట్టణంలో ఓ గదిని అద్దెకు తీసుకుని భారీగా స్టాక్ పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్న వైనం..
- నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం తీరు?
- యాజమాన్యంపై ఎంఈఓ ఆగ్రహం..
- స్టాక్ రూమ్ సీజ్

2 లో



# అచ్చంపేట గురుకులంలో దుర్వాసన అపరిశుభ్రత



- ప్రిన్సిపాల్, సిబ్బంది పనితీరుపై గురుకులం జైంట్ సెక్రటరీ ఫైర్
- విద్యార్థుల హాజరు శాతం పెంచి తీరాలి
- కొనసాగుతున్న మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలి
- గురుకులం జాయింట్ సెక్రెటరీ కంబపాటి శారద

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 19:

తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో పోటీపడుతూ ఇట్లు దక్కించు కోవడం కోసం విద్యార్థులు ముందు వరుసలో ఉంటున్నారు. తెలంగాణ గురుకులాలు అంటేనే ఓ ప్రత్యేకత ఉంది. గురుకుల హాస్టల్ అంటేనే విద్యారంగం, క్రీడారంగంలో ముందు వరుసలో ఉంటారని గట్టి నమ్మకం, ఆత్మవిశ్వాసం విద్యార్థుల తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో ఏర్పడింది. అలాంటిది నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో దుర్వాసనతో కంపు కొడుతూ.. చుట్టుముట్టు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడం నిదర్శనంగా నిలుస్తుంది. బుధవారం తెలంగాణ గురుకులం..

మిగతా 2లో..



# కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన యశస్విని, ఝాన్సీరెడ్డి

- ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, సప్తల్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు..

2 లో..





# అచ్చంపేట గురుకులంలో దుర్వాసన, అపరిశుభ్రత



## కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన యశస్విని, ఝాన్సీరెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 19:**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు బుధవారం ఢిల్లీలోని క్యాంపు కార్యాల యంలో ఏఐసిసి జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే సిడబ్ల్యుసి కమిటీ మెంబర్ సప్పల్ సింగ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ..

**నల్లగొండ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 19:**

నల్లగొండ జిల్లా నూతన యస్.పి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్.










(మొదటిపేజీ తరువాయి..)

జెయింట్ సెక్రెటరీ కంబపాటి శారద ఆకస్మికంగా హాస్టల్ కు రావడం జరిగింది. ముందుగా క్రీడా మైదానం, విద్యార్థుల డార్మెట్లీ, వంట గది, క్రీడా ప్రాంగణం తిరిగి పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని చూడడం జరిగింది. తధానంతరం విలేకరుల సమావేశంలో జయం సెక్రటరీ శారద మాట్లాడుతూ.. జూన్ 1నా హాస్టల్ పునః ప్రారంభం కావడం జరిగిందన్నారు. హాస్టల్లో మొత్తం 640 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. స్కూలు ప్రారంభం అయ్యి 19 రోజులు పూర్తి కావస్తున్న నేటికీ 61 మంది విద్యార్థులు ఉండడం ఏంటది ప్రిన్సిపాల్ రాములపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తక్షణమే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఉన్న మెనూలో విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న చుట్టుముట్టు పరిసర ప్రాంతాలను తక్షణమే సిబ్బందితో పరిశుభ్రంగా మార్చాలన్నారు. గార్మెంట్ దగ్గర్లో ఉన్న బాత్రూం డోర్లు విరిగిపోయి దర్శనమిస్తున్నాయి.




లెట్రిన్ వాసన కంపు కొడుతుంది. విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఘాటుగా మందలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ప్రవేట్'లో చదవలేక విద్యార్థుల అరిగోస





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూన్ 19:**

జూన్ మాసంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాల లు, కళాశాలలు నూతన ఉరవడులతో విద్య బోధన అందించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం అవుతుంటారు. ఓ పక్క ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు.. అంటూ ప్రభుత్వ పాఠశాలలు ముందుకు వెళ్లాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. ఎందుకు భిన్నంగా ప్రైవేటు పాఠశాలలో మీ పిల్లల తలరాతలు మారుతాయి అని స్కూలు ప్రారంభం కాకముందే ప్రైవేటు యజమానులు తమ సిబ్బందితో గ్రామ గ్రామం తిరుగుతూ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్తూ పాఠ శాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు అపోహల కల్పితతో పిల్లలను చేర్పించుకుంటున్న ప్రస్తుత తరుణం.. చేరిన తర్వాత విద్యార్థుల డ్రెస్ మెటీరియల్స్, పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారని క్షేత్రస్థా యిలో ఆరోపణ లు ఎల్లివెత్తుతున్నాయి. అచ్చంపేట పట్టణంలోని బుధవారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో ఓ అద్దగదిలో ప్రభుత్వం నిబంధన లకు విరుద్ధంగా లక్షల రూపాయల పాఠ్యపుస్తకాలు, మెటీరియల్స్ పేరుతో రహస్యంగా విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారని అచ్చంపేట ఏబీవీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లో పాఠ్యపుస్తకాలు, డ్రెస్ మెటీరి యల్ అమ్ముతున్న విషయం ఆ నోట ఇనోట తొక్కడం పైన విషయం మరింత తీవ్ర స్థాయికి తెరలేపింది. ఈ విషయంపై సంబంధిత ఎంఈఓ రామారావుకు సమాచారం చెరవేయడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గుర్తుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో పాఠ్యపుస్తకాలు, డ్రెస్ మెటీరియల్స్ ను చూసి ఎంఈఓ రామారావు అవకయ్యాడు. ఇట్టి విషయంపై తీవ్రస్థాయిలో యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పాఠ్య పుస్తకాల చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ఓ ఇంట్లో ఉంచిన పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేయడం జరిగింది. ఇట్టి విషయంపై తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా పాఠ్య పుస్తకాలు, డ్రెస్ మెటీరియల్ విషయంపై డీఈవో దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తదుపరి ఆదేశాల మేరకు వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.





### ఎంఈఓ మాటలు లెక్కచేయని ప్రైవేటు యాజమాన్యం..

గుర్తు చెప్పడు కాకుండా గోపయంగా శ్రీ చైతన్య స్కూల్ వాళ్ళు విద్యార్థుల పాఠ్యపుస్తకములు, డ్రెస్ మెటీరియల్స్ అమ్మకాలపై ఎంఈఓ రామారావు ఫైర్ కావడం పట్ల ఆయన మాటను పెడుతూ నిర్లక్షపు సమాధానం చెబుతూ అధికారి అన్న ఆలోచన లేకుండా యజమాన్యం వ్యవహార శైలిపై పట్టణ ప్రజలు తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాల పనితీరు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూళ్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పక్షం నేతలు ప్రదీప్ రెడ్డి, అనిల్, కుంబ్లే మంజునాథ్ లు అన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

◆ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్



మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 19:

తెలంగాణలో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ విద్య హక్కు చట్టం కింద ప్రతి ప్రైవేట్. కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు ప్రోత్సహించడం వలన విద్య వ్యాపారంగ మారిందని ఆరోపించారు. పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాల్సిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వాటి పేరుతో వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు వేలాది రూపాయలు ఫీజులు వాళ్లే నిర్ణయించి వసూలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకోరావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే తరగతుల వారీగా ఫీజు నిర్ణయించి అట్టి ఫీజులను నోటీసు బోర్డుపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో డ్రస్సులు, పుస్తకాలు అమ్మే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కొత్త బ్రాండ్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక రెగ్యులేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం 20 నుంచి 50% ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలన్నారు. ఒకే పేరుతో వందలాది బ్రాంచీలు పెడుతూ విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలన్నారు. ఇరుకైన గదుల్లో సేఫ్టీ లేని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి అమలు కోసం ప్రభుత్వం కృషి చేయాలని సీ.ఎం రేవంత్ రెడ్డికి వినతి సమర్పించినట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.





## ఏరియా ఆస్పత్రిలో పేషెంట్స్‌కు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 19:

మన ప్రియతమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో పేషెంట్స్ కు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.సి.సి అధ్యక్షుడు శంకర్ నాయక్ మరియు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఎవరు కూడా బర్త్డే కేక్స్ కట్ చేయవద్దని మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కూడా పేదలకు అండగా ఉంటాం అనే భరోసాని ఇస్తూ వారికి సహాయ సహకారాలు అందించే దిశగా అడుగులు వేయాలని రాహుల్ గాంధీ పిలుపుమేరకు పుట్టినరోజు సందర్భంగా మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్నటువంటి పేషెంట్స్ కు మరియు వారి సహాయకులకు పాలు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశామని రాహుల్ గాంధీని మేమందరము ఆదర్శంగా తీసుకుంటామని వారు ప్రతిక్షణం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడని వారికి వారు అకుంఠిత దీక్షతో పాదయాత్రలు చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట నిలబెట్టారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నైతిక విజయం మాదేనని, ప్రధాని మోడీ కుల మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కున్నాడని వారు 400 సీట్లకు పైగా వస్తాయని ఎన్ని ప్రగల్భాలు పలికినప్పటికీ వారి మాయమాటలు నమ్మకుండా ప్రజలు వారికి సరైన మెజార్టీ ఇవ్వలేదని విషయం మనందరికీ తెలిసిందేనని ఇప్పటికి కూడా వారు మోసపూరిత మాటలతోనే కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రధానమంత్రి కాగలిగారని, కానీ నైతిక గెలుపు మాత్రం మా కాంగ్రెస్ పార్టీ దేనని, అయినప్పటికీ మేము చెక్కుచెదరని ధైర్యంతో ముందుకు వెళ్తామని ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం అను నిత్యం పాటుపడతామని మా రాహుల్ గాంధీ ఇచ్చే ప్రతి పిలుపును మేము శిరసావహిస్తూ పార్టీలో క్రమశిక్షణ గల సైనికుల లాగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, సగా జలంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, సికిందర్, బలుగురి శ్రీను, అబ్దుల్లా, విష్ణు, అనిల్, చక్రి, ఇరుగు మధు, అవుట శ్రీను, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు పంచాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్




అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జూన్ 19:

అచ్చంపేట నియోజకవర్గం లోని ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నిర్మాణం చేసుకోలేక పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చంపేట పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన వాటిని రద్దుచేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి కొందరికి మాత్రమే ఇచ్చారని మిగతా భూమిని ప్లాట్లుగా చేసి ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో అచ్చంపేట డివిజన్ సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం చేస్తూ ముందుగా సిపిఎం పార్టీ జెండాను సీనియర్ కామ్రేడు చిన్న అంజనేయ ఎగరవేశారు. అనంతరం అమరవీరులకు నివాళి అర్పిస్తూ నినాదాలు చేశారు. శిక్షణ తరగతులకు అధ్యక్షతగా కామ్రేడ్ శంకర్ నాయక్ వ్యవహరించారు శిక్షణ తరగతుల ప్రారంభం చేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశాల యొక్క మాట్లాడారు. ఈ దేశంలో పార్లమెంటు ఎన్నికలు మొన్ననే జరిగాయని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తిరిగి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నదని వారు అన్నారు. చేసిన అభివృద్ధి పనిని చెప్పుకోలేక మత వైశాల్యాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే బిజెపి ప్రయత్నం చేస్తుంది తప్ప ఈ దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపికి ప్రజలు తగిన స్థాయిలో బుద్ధి చెప్పారని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని లేనిచో రాబోయే కాలంలో ప్రజల పక్షాన రాష్ట్రంలో ఉద్యమం చేపడుతామని వారు అన్నారు. కులం,మతం మతోన్మాదం క్లాసును క్లాస్ టీచర్ కె. వెంకటేశ్వర్ గారు బోధించారు. దేశంలో మతాల పేరుతో ఆధిపత్యం ధోని కొనసాగుతుందని అది దేశ ప్రజలకు ప్రమాదంగా మారుతుందని వాటిని ప్రజలు గమనించాలని వారు అన్నారు. ఈ దేశంలో దోపిడి చేసే వర్గం దోపిడీకి గురయ్యే వర్గం మధ్య జరుగుతున్న ప్రజా పోరులో దోపిడి గురయ్యే వర్గం రాజ్యాధికారం కోసం నూటికి ఎనభై శాతం ప్రజలు ఐక్యమత్యం అయినప్పుడే సాధ్యం అవుతుందని వాటికోసం ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ దేశంలో అసమానతలు లేకుండా ఉండాలంటే కమ్యూనిస్టులు రాజ్యాధికారంలోకి వస్తే తప్ప మారదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లేష్ నాగరాజు వెంకటయ్య చంద్రయ్య భారీ మామ్ మధు బాలు సైదమ్మ రజిత పార్వతి వెంకటయ్య కృష్ణ శివకుమార్ స్వామి లక్ష్మయ్య కృష్ణయ్య పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

◆ డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జూన్ 19

అచ్చంపేట పట్టణం లో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కేక్ కటింగ్ చేయడం జరిగినది అదేవిధంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాసం రక్షణ కు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ . భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత శ్రీ రాహుల్ గాంధీ అని,అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ,యువత కు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు భారతదేశంలోనే కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రెండవ వ్యక్తిగా గుర్తించబడినదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.








# భావితరాల భవిష్యత్ నాయకుడు రాహుల్ గాంధీ

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 19:**

రాహుల్ గాంధీ ప్రజల మనిషని, దేశ ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్



నియోజకవర్గ పరిధిలో 1వ వార్డు బోయిన్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, 4వ వార్డు పీకేట్ చౌరస్తాలో, 2వ వార్డులోని ఇందిరా గాంధీ చౌరస్తాలు సీనియర్ నాయకుడు శ్యాసన్ రాజు ఆధ్వర్యంలో, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో పాటు బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, ముప్పిడి గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోల్లు కిషన్, కాంగ్రెస్ నాయకులు బంగారు సదానంద్, బల్వంత్ రెడ్డి, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ కుమార్, మారుతి గౌడు, హరికృష్ణ, గుడు బాయ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఇటుక గోపి, సంద్రపాటి నాగరాజు, రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టిన

# ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

- నాణ్యత మైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుంది
- 70 లక్షలతో పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు
- ఉన్నంత స్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) ఆర్.భరత్ జూన్ 19**

అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నంత బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఒకే ఉపాధ్యాయుడన్న బడులను మూసి వేయవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని. అదేవిధంగా 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగాడియేషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో తోపాటు విద్యా సమస్యలపై పరిష్కరించడానికి త్వరలోనే విద్యా కమిషన్ మరియు వ్యవసాయ కమిషన్ అని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలియజేయడం జరిగింది. దీనితో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించే విద్యార్థుల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అధికారులు చేయవలసిన అవసరాలకు ఎంతైనా ఉందని తెలియజేయడం జరిగినది. దానితోపాటు రాష్ట్ర ప్రభుత్వము పాఠశాల భవనం పునర్ నిర్మాణానికి రెండు వేల కోట్లు కేటాయించడం జరిగింది కావున విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పించి,విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యత మైన విద్యను పొందవలసిందిగా సూచించడం జరిగినది. ప్రస్తుతమున్న కాలములో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతున్న అధికారులు మరియు శాస్త్రవేత్తలు అదేవిధంగా రాజకీయ నాయకులు అందరూ 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ప్రభుత్వ బడులోనే చేరాలని పిలుపునివ్వడం జరిగినది. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బాలుర అచ్చంపేట కావలసిన మౌలిక వసతుల కోసం 70 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగినది. ఉప్పనంతల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గాజుల వెంకటేష్ కుమారుడు గౌతమ్ ను ఆరవ తరగతిలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అచ్చంపేట యందు చేర్పించడం తో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని దేహం తో వారి కుమారుని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించిన ఉపాధ్యాయ దంపతు లకు ఎమ్మెల్యే సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, ప్రధాన ఉపాధ్యాయులు జీవన మూర్తి, జిల్లా అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.








## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–జూన్ 19:**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత మాజీ ఏఐసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల దశ దిశ మార్చుతున్న ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. అంతేకాకుండా న్యాయ్ యాత్ర తర్వాత దేశవ్యాప్తంగా మారుమోగిపోయిన పేరు రాహుల్ అని, గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్ తనదైన మార్కుతో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కాందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్ర చారి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, మహిళా మండలి అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, యూత్ పట్టణ అధ్యక్షుడు బసన పోయిన మహేష్ యాదవ్, నాయకులు హనుమాన్ల నరేందర్ రెడ్డి నడిగడ్డ శ్రీనివాస్, నల్లపు రాజు లక్ష్మణ్, తండా రవి, విద్యాల అనిల్ వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 'రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలి'

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 19:**

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రైతు రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డు లింక్ చేయాలని అధికారులు నిర్ణయించడం మంచిది కాదని తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగుజానేసు ఒక ప్రకటనలో విడుదల చేస్తూ రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాన్నుడు వైఖరి అవలంబిస్తుందని గతంలో రెండు ఎకరాల పైన ఉన్న రైతులకు వేసిన రేషన్ కార్డులు లేవని అదేవిధంగా డాక్టర్ లేదా నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని చెప్పి రైతు రేషన్ కార్డులు తీసివేయడం జరిగింది అని అన్నారు.మళ్లీ ఇలా వేసిన కార్డు నిబంధన పెట్టడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగము జరగదని ఈ నిర్ణయం ఎన్నికల హామీకి విరుద్ధంగా ఉందని విమర్శించారు.ఈ నిబంధన పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.రైతుల రుణమాఫీ విషయంలో అందరికీ ఆమోదయోగంగా ఉండే విధానాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ప్రైవేట్ పాఠశాలల్లో 'ఫీజుల నియంత్రణ' చట్టాన్ని అమలుపర్చాలి

◆ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్



అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జూన్19:

బీసీ విద్యార్థి సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దేగ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలి. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను తీసుకుంటున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి... అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు..అదేవిధంగా జర్నలిస్టుల మొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు అదేవిధంగా నిట్ పరీక్ష ను రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

## భవిత జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గ్రాండ్ వెల్కమ్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి భామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్) జూన్19:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వినూతనంగా స్వాగతం పలికారు. ముందుగా విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరపున స్వాగతం పలికి కేక్ కట్ చేసి విద్యార్థులకు వెల్కం చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ బాలరాజ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాల నియమాలను పాటిస్తూ, కళాశాల ఉపాధ్యాయ బృందానికి సహకరిస్తూ క్రమశిక్షణతో చదివి, మంచి మార్కులు సంపాదించి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, అదేవిధంగా సెకండ్ ఇయర్ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








# నీట్ విద్యార్థులకు న్యాయం జరగాలని
# ఎన్ఎస్‌యుఐ సంతకాల సేకరణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-ప్రతినిధి ఆర్.భరత్ జూన్ 19:

అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈరోజు ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా అనేక మంది విద్యార్థులు నష్టపోయారని కావున నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన వారిని తక్షణమే శిక్ష వేయాలని ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనంగా ఉండడం బాధాకరమని తెలియజేస్తూ నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ దేశవ్యాప్తంగా నీట్ పరీక్షను నిర్వహించాలని పట్టణంలోని వివిధ కళాశాలలో విద్యార్థులు మరియు తల్లితండ్రులతో సంతకాలు స్వీకరణ చేయడం జరిగినది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నీట్ పరీక్షలు రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, ప్రధాన కార్యదర్శి సోహెల్, ఉపాధ్యక్షులు రాజేందర్, గ్రేటర్ హైదరాబాద్ మెడికల్ కాలేజ్ ప్రెసిడెంట్ అన్వేష్, టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్,మధు, ఆంజనేయులు, కరోనా తదితరులు పాల్గొనడం జరిగినది.

# భావి భారత ప్రధాని రాహుల్ గాంధీయే..

ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భారతదేశ భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ యేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కోసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ వేడుకలకు చిన్నారెడ్డి హాజరై కేక్ కోసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర పేరిట మొదటి దఫా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రెండో దఫా మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూర్చాలని అన్నారు. ఎంతో పెద్ద సంకల్పంతో చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడంతోనే ఇండియా కూటమి అధికారానికి చేరువై ఎన్డీఏ కూటమికి దడ పుట్టించిందన్నారు. వచ్చే ఐదేళ్ల తర్వాత మరోసారి కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో పాటు కేంద్రంలో రాహుల్ గాంధీ అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పడనుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, నాయకులు ఖమర్ మియా, నందిమల్ల యాదయ్య, రాగి వేణు, పెంటన్న యాదవ్, చెన్న రాములు, మెంటపల్లి రాములు, వేణాచారి, దాసరాజుల భాస్కర్, ఎల్లయ్య, అబ్దుల్లా, ఇర్షాద్, గడ్డం వినోద్, నరసింహ, బండలయ్య, ఆసిఫ్, నరేందర్ రెడ్డి, రామకృష్ణ, చరణ్, నాగార్జున, రవి, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన మేకల రమేష్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం జూన్ 19:

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గల ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు, బుధవారం నాడు ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో,ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్ ఒకటవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు, పలకలు బలపాలు పెన్సిల్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఇలా పలకలు బలపాలు,పెన్సిల్లు అందజేయటం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి,ఉపాధ్యాయులు రామారావు,గ్రామ పెద్దలు మన్నే మోహన్ రావు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మంద మహేష్ కుటుంబంకి నిత్యావసర వస్తువులు పంపిణీ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 19:

ఇటీవల మరణించిన బోనకల్ మండలం రామాపురం గ్రామంకి చెందిన మంద మహేష్ తన తోటి స్నేహితులు పదవతరగతి విద్యార్థులు కలిసి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించారు. పదవతరగతి విద్యార్థులు ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను పంపిణీ చేయటం జరిగింది. మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంధం ఆనంద్, తడికమళ్ళ వేణు, ఎస్ కె ఫరీద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక లక్ష్యంతో చదవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి అన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం 5వేల నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో గ్రామీణ భాగస్వామి సంస్థ డైరెక్టర్ నాగేంద్ర స్వామి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాలికలతో పాటు వారి తల్లిదండ్రులను అభినందించారు.







### రాబోవు కాలానికి కాబోయే ప్రధాని

# రాహుల్ గాంధీయే..!

- రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మెఘారెడ్డి
- రాజీవ్‌చౌక్‌లో బాణాసంచా పేల్చి కేక్ కోసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రాబోవు కాలానికి కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీయేనని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ కేక్ కోసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై కేక్ కోసి రాహుల్ గాంధీకి జన్మదిన వేడుకలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడోయాత్ర పేరిట పాదయాత్ర చేసి దేశ ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ముచ్చెమటలు పట్టించి అధికారానికి దగ్గరగా తీసుకువెళ్లిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నారని రానున్న రోజుల్లో తప్పకుండా దేశ ప్రధాని అవుతారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కౌన్సిలర్లు వెంకటేష్, జయసుధ మధుసూదన్ గౌడ్, ఎల్ఐసి కృష్ణ, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ కుమార్, యాదగిరి, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఎస్ కే షఫీ, నాయకులు సత్యశీలా రెడ్డి, యాపర్ల రామ్ రెడ్డి, దేవన్న నాయుడు, నడిమిగేరి రాహుల్ గాంధీ, రంజిత్ సాగర్, ఫ్రెండ్స్ ఆప్టికల్స్ రఫీ, కూరగాయల రవి ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు, పుస్తకాల

# ధరలను నియంత్రించాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ బాషా

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణతో పాటు పాఠ్యపుస్తకాల ధరలను నియంత్రించాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ భాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి చదువుకునే విద్యార్థి పాఠ్య పుస్తకాలకు నాలుగు వేలు ఉంటే పదవ తరగతి చదువుకునే విద్యార్థుల పాఠ్యపుస్తకాలకు ఏ స్థాయిలో ధరలు ఉంటాయో ఊహించలేమని



ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఫీజుల వివరాలు బోర్డుపై ఉంచాలని, పాఠ్య పుస్తకాలు అసలే విక్రయించరాదని సూచించారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి పాఠశాల స్థాయిని బట్టి ఫీజులు నిర్ణయించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం వంటివి విక్రయించకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వీటన్నిటిపై ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానని హెచ్చరించారు.

## జిల్లా అభివృద్ధికి సమన్వయంతో ముందుకు వెళ్ళండి

- కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా అభివృద్ధికి వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి సూచించారు. ఇటీవల కలెక్టర్ ల బదిలీల్లో భాగంగా నూతనంగా వచ్చిన ఆదర్శ్ సురభి ని ఆయన బుధవారం జిల్లా కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా అభివృద్ధికి తాము ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని అధికారులను సమన్వయం చేస్తూ ప్రజాప్రతినిధులకు సహాయ సహకారాలు అందిస్తూ దోహదం చేయాలని కోరారు.





# ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మండలం అంకూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే ప్రమాద బాధితుడిని ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. అంకూర్ గ్రామం నుంచి వనపర్తికి మోటార్ బైక్ పై వెళ్తుండగా కుక్క అడ్డం వచ్చి కింద పడడంతో ఆయనకు కుడికాలు విరిగింది. దీంతో శస్త్ర చికిత్స నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులు మహబూబ్నగర్ లోని ఓ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర రెడ్డి ని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.





## ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన

# ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

**ఢిల్లీ (నేటి ఫోకస్‌న్యూస్)జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహల్ గాంధీ జన్మదిన వేడుకలు ఢిల్లీలో ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి.. ఢిల్లీలోని ఏఐ సీసీ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యు రాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి నియోజకవర్గం, (ఫోకస్ న్యూస్):**

మహుబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఈ రోజు పెద్దవంగర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ గారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కుటుంబం భారతదేశం కోసం, భారతీయుల అభివృద్ధి కోసం ప్రాణ త్యాగాలు చేసిందన్నారు. రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న సోనియా గాంధీ పదవి త్యాగం చేసింది అన్నారు. లాంటి త్యాగాల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ,హత్ సే హాత్ జోడోయాత్ర పేర దేశ నలుమూలల తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో విజయం సాధించి కొంత తేడాలో ప్రధానమంత్రి కాలేకపోయాడు. కానీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనాన్ని సృష్టించాడన్నారు. దేశ సర్వతోముఖ అభివృద్ధి కోసం బిజెపి పై పోరాటం చేస్తూ రాబోయే రోజుల్లో బిజెపిని చిత్తుగా ఓడించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, %ర్% సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్,పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,పట్టణ యూత్ అధ్యక్షులు అనపురం వినోద్,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, పవన్, ముత్తినేని శ్రీనువాస్,లింగమూర్.

# శంకర్ గౌడ్‌కు మాతృవియోగం

◆ సంతాపం తెలిపి నివాళులర్పించిన పలువురు నేతలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు, యాపర్ల జిహెచ్ఎం పలుస శంకర్ గౌడ్ మాతృమూర్తి తాటిపాముల మాజీ సర్పంచ్ అనసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆమె నివాసానికి వెళ్లి అనసూయమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాగా మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి ఫోన్ చేసి శంకర్ గౌడ్ కు సంతాపం తెలిపారు. అలాగే సాహితీ కళావేదిక సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శంకర్ గౌడ్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అనసూయమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, బిఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు

◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభి ని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి బిజెపి తరపున తమ సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి, అక్కల రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.